ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11-01-2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతులు, పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

2. మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

3. గణ తంత్ర దినోత్సవం సందర్భంగా, ఈనెల 26న డిల్లీలోని కర్తవ్యపథ్ లో జరిగే వేడుకల్లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రానికి చెందిన 31 మందిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది.

4. సంక్రాంతి పండుగ నేపధ్యంలో అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని 188 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి శ్రీధర్ చెప్పారు.

**రవాణా శాఖ అధికారులు**

నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల పై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు . చెన్నై , తిరువనంతపురం, పాండిచ్చేరి, మంగళూరు, మైసూరు, కన్యాకుమారి నుండి హైదరాబాద్ వస్తున్న బస్సులను ఆరంఘర్ చౌరస్తా వద్ద తనిఖీ లు నిర్వహిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 11 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేశామని రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం తెలిపారు.

పిటిసి, రంగారెడ్డి

ఆహ్వానం:

గణ తంత్ర దినోత్సవం సందర్భంగా , ఈనెల 26న డిల్లీలోని కర్తవ్యపథ్ లో జరిగే వేడుకల్లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రానికి చెందిన 31 మందిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించిందని రక్షణ శాఖ ప్రజా సంబంధాల అధికారి ఎం. శివహరి నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో PM యశశ్వీ పధకం కింద గణనీయమైన సేవలు అందించిన 23 మందిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించింద న్నారు. ఆర్ధికంగా వెనుకబడిన , ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్ధులకు స్కాలర్షిప్ అందించే పథకం - PM యశశ్వీ పధకం. కాగా , చేనేత రంగంలో విశేష సేవలందించిన ముగ్గురి ని, హస్తకళల రంగంలో కృషి చేసిన మరో అయిదుగు రిని కూడా ఈ వేడుకకు ఆహ్వానించారు.

-----MSL

**మిడ్ మానేరు**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మాన్వాడ వద్దగల మిడ్ మానేరు నుంచి లోయర్ మానేర్ డ్యామ్ కి నీటి విడుదల కొనసాగుతోందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఎల్ఎండీకి 3 వేల క్యూసెక్కులు, కుడికాల్వ ద్వారా 250 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. ప్రాజెక్టులోకి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి 2 వేల 810 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తోందని తెలిపారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

**RAILWAYS**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని 188 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి శ్రీధర్ చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ, విశాఖపట్నం – సికింద్రాబాద్ వందే భారత్ రైలు కు ఈ రోజు నుంచి అదనపు బోగీలను అనుసంధానం చేస్తున్నామని, అలాగే సాధారణ ప్రయాణీకుల కోసం పెద్ద సంఖ్యలో జన సాధారణ రైళ్ళను నడుపుతున్నట్లు వెల్లడించారు. పొరుగు డివిజన్లు కూడా కలుపుకొని మొత్తం 366 ప్రత్యేక రైళ్ళు తెలుగు రాష్ట్రాలలో వివిధ స్టేషన్లకు , కోల్కత్త, చెన్నై బరంపూర్ లాంటి దూర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు చెప్పారు.

(SoundByte-Shridhar)

------MSL

**పొన్నం ప్రభాకర్**

మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్లమ్మ చెరువు వద్ద 45 లక్షల రూపాయల తో నిర్మించనున్న షాదిఖానా, కుట్టు శిక్షణ కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. . తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు వేములవాడ , సిరిసిల్ల, జమ్మికుంట, హుస్నాబాద్ ప్రాంతాల్లో ప్రార్ధనా స్థలాల అభివృద్ధికి 5 లక్షల చొప్పున ఖర్చు చేశామని అన్నారు . వీటితో పాటు మైనారిటీలకు విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

పీటీసీ, సిద్దిపేట

**పత్తి కొనుగోళ్లు బంద్...**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈరోజు నుంచి 15వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు మండలం రేపల్లెవాడలోని మహేశ్వరి , శ్రీరామ్ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కొనుగో ళ్లు జరగవని, రైతులు పత్తి ని తీసుకొని రావద్దని సూచించారు. తిరిగి 16వ తేదీ నుంచి కొనుగో ళ్లు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

పిటిసి, మంచిర్యాల

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 15 వేల 898 మంది రైతులకు సన్న రకం ధాన్యానికి 50 కోట్ల 33 లక్షల రూపాయలను బోనస్ గా చెల్లించినట్టు జిల్లా పౌర సంబంధాల శాఖ డీఎం రాజేందర్ తెలిపారు. సన్న రకాల కు గతంలోనే 49 కోట్ల 72 లక్షల రూపాయలు చెల్లించగా , తాజాగా మిగిలిన 61 లక్షల నిధులు కూడా విడుదలయ్యాయని పేర్కొన్నారు. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో 4.31 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు.

పిటిసి, కామారెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని పలు మండలాల్లో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ఈనెల 20వ తేదిన పర్యటిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ని ఆదేశించారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కొత్తగూడెం-పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని , కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటైతే జిల్లా పర్యాటకంగా , పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలియజేశారు.

PTC- B.KGM

**SURYAPET**

సంక్రాంతి సెలవు ల సందర్భంగా హైదరాబాద్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రద్దీ నెలకొంది. ఈ నేపథ్యంలో వాహనదారులకు , సూర్యాపేట జిల్లా ప్రజలకు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పలు సూచనలు చేశారు. జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు , ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్త లు వహించాలని ఎస్పీ సూచించారు. అవసరమైన చోట ఏర్పాటు చేసిన డైవర్షన్స్ , గమనిక బోర్డులు పెట్టడం జరిగిందని వాటిని పాటిస్తూ వాహ నదారులు నెమ్మదిగా వెళ్లాలనీ అన్నారు. రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిల పవద్దని సూచించారు.

PTC, Suryapet

**లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి**

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. హైదారాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు ఈ సందర్భంగా పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద పలువురు నాయకులు నివాళి అర్పిస్తున్నారు.

డెస్క్

**వడ్డే ఓబన్న**

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ , సభలూ, సమావేశాలూ నిర్వహిస్తున్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి , బ్రిటీషు వారిపై ఓబన్న జరిపిన స్ఫూర్తిదాయక పోరాటాన్ని గుర్తుచేసుకుంటున్నారు. ఆయన సేవలకు నివాళీగా వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో వడ్డే ఓబన్న కు ఘనంగా నివాళి అర్పించారు.

**-------------MSL**

**పొంగులేటి**

రైతులు, పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈరోజు ఖమ్మంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. రైతు భరోసా పథకం లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు గ్రామాల వారీగా అధికారులు సాగు భూముల వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

పిటిసి, ఖమ్మం